ప్రజాశక్తి
గురువారం 6 జూన్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మంత్రి పదవులెవరికి?

- ఎక్కువమంది పోటీతో టిడిపిలో ఉత్కంఠ
- తొలి జాబితాలో మనోహర్‌కు ఛాన్సు!
- రేసులో కన్నా, యరపతినేని, జీవీ ఆంజనేయులు
- సీనియారిటీ, సామాజిక సమీకరణల కోణంలో ఆశలు

కన్నా లక్ష్మీనారాయణ

నాదెండ్ల మనోహర్

యరపతినేని శ్రీనివాసరావు

జీవీ ఆంజనేయులు

తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాష్ట్రంలో త్వరలో ఏర్పడనున్న టిడిపి ప్రభుత్వ మంత్రివర్గంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఎవరికి ప్రాధాన్యం ఉంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో 17 స్థానాలకు గాను 16 మంది టిడిపి నుంచి గెలుపొందారు. తెనాలి నుంచి జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. జనసేన నుంచి నాదెండ్ల మనోహర్‌కు మంత్రి పదవి ఖాయంగా ఉంటుందని చెబుతున్నారు. టిడిపి నుంచి కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, జి.వి.ఆంజనేయులు, పత్తిపాటి పుల్లారావు, తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు మంత్రి పదవులు ఆశిస్తున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని స్థానాల్లో టిడిపి గెలవడంతో ఈసారి పార్టీలో అంతర్గతంగా పోటీ పెరిగింది. జూనియర్, సీనియర్ తేడా లేకుండా ఎవరికి వారు వివిధ సామాజిక తరగతుల్లో తమకు మంత్రిగా అవకాశం వస్తుందని ఆశిస్తున్నారు. తొలిసారిగా ఎన్నికైన నశీర్ అహ్మద్ మైనార్టీ కోటాలో, బిసి మహిళగా గ ౕ ళ ా ౢ మాధవి కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు.

అయితే తొలి జాబితాల్లో సీనియర్లు నాదెండ్ల మనోహర్‌తో పాటు కన్నాకు ఛాన్సు ఉంటుందని కూటమి నేతలు అంచనా వేస్తున్నారు. సత్తెనపల్లి నుంచి గెలుపొందిన కన్నా టిడిపిలో చేరేముందే పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆయన పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి పలు నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారు. కాపు సామాజిక తరగతి ఓట్లును పూర్తిస్థాయిలో టిడిపికి బదిలీ అయ్యేలా కన్నా కృషి చేశారని టిడిపి నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కన్నాకు కీలకమైన శాఖ దక్కుతుందనే వాదన టిడిపిలో విన్పిస్తోంది. గురజాల నుంచి గెలుపొందిన యరపతినేని శ్రీనివాసరావు మొత్తం ఏడుసార్లు పోటీ చేయగా

▶ 2లో

కేంద్ర మంత్రివర్గంలోకి పెమ్మసాని చంద్రశేఖర్?

గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికైన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఎన్‌డిఎ కూటమిలో చర్చ జరుగుతోంది. కేంద్రంలో ఏర్పాటు కానున్న ఎన్‌డిఎ ప్రభుత్వంలో టిడిపి, జనసేన కూడా భాగస్వామ్యం కావాలని తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలో భారీ ఆధిక్యతతో గెలుపొందిన చంద్రవేఖర్‌కు అవకాశం ఇవ్వనున్నట్టు తెలిసింది. టిడిపి ప్రతిపాదించిన ఎంపిల్లో పెమ్మసాని పేరు ఉంటుందని ఆ పార్టీ వర్గాల్లో బుధవారం చర్చ జరిగింది. చంద్రబాబు నాయుడుతో కలిసి చంద్రశేఖర్ బుధవారం ఢిల్లీ వెళ్లారు. ఎన్‌డిఎ కూటమి చర్చల్లో టిడిపికి ఇచ్చే మంత్రి పదవుల్లో పెమ్మసాని పేరుకూడా ఉన్నట్టు తెలిసింది.

యంత్రాంగంలో భారీ మార్పులు

- త్వరలో అన్ని స్థాయిల్లోనూ బదిలీలు
- వారం రోజుల్లో ఉత్తర్వులకు అవకాశం
- నేతలను ప్రసన్నం చేసుకునేందుకు పలువురి యత్నాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో అన్ని స్థాయిల్లో బదిలీలు జరగనున్నాయి. జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతోపాటు వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారుల బదిలీ అనివార్యంగా ఉంటుందని తెలిసింది. ప్రధానంగా వైసిపి ప్రభుత్వ హయాంలో టిడిపి నేతలను ఇబ్బంది పెట్టిన అధికారులంతా మొదటి దశలోనే బదిలీ కానున్నారు. వీరిలో డిప్యూటీ కలెక్టర్లు, మున్సిపల్ కమిషన్లు, అదనపు కమిషనర్లు ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల సమయంలో పొన్నూరు, గుంటూరు పశ్చిమ రిటర్నింగ్ అధికారుల తీరుపై టిడిపి నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా జిల్లా అధికారులు పరిశీలించలేదని తెలిసింది. గుంటూరు పశ్చిమ రిటర్నింగ్ అధికారి పూర్తిగా వైసిపికి అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు మూటగట్టుకున్నారు. దీంతో వీరిద్దరి బదిలీకి టిడిపినేతలు ప్రయత్నిస్తున్నారు.

2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వంలో నిరాదరణకు గురైన, సస్పెన్షన్‌కు గురైన వారంతా తిరిగి మెరుగైన పోస్టింగ్‌ల కోసం గత బుధవారం జిల్లాలోని పలువురు టిడిపి నూతన ఎమ్మెల్యేల వద్దకు క్యూ కట్టారు. తమకు సరైన పోస్టింగ్ రాలేదని, అర్హతలేని, జూనియర్లను అందలం ఎక్కించారని పలువురు సీనియర్లు వాపోయారు. ఈ మేరకు పలు మార్పులు చేయనున్నారు. పోలీస్‌శాఖలో ఎస్‌ఐ స్థాయినుంచి అదనపు ఎస్‌పి స్థాయి వరకు బదిలీలు తప్పకపోవచ్చునంటున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అధికారులు వైసిపి హయాంలో కీలక పోస్టుల్లో పనిచేసి తిరిగి మరోచోటా తమకు మెరుగైన స్థానం కోసం సామాజిక తరగతుల వారీగా కులం కార్డుతో టిడిపి ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకునేందుకు అప్పుడే క్యూ కడుతున్నారు.

వైసిపికి అనుకూలంగా పనిచేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు ఇప్పుడు టిడిపిలోని తమ కులానికి చెందిన ఎమ్మెల్యేల పంచన చేరేందుకు పావులు కదుపుతున్నారు. బుధవారం టిడిపి కార్యకర్తలతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు కూడా టిడిపి ఎమ్మెల్యేల కార్యాలయాల్లో కన్పించారు. గత ఐదేళ్లుగా తమకు ఆయా శాఖల్లో తమకు కీలకమైన పోస్టులు లభించక నిరాదరణకు గురైన వారు, లూప్ లైనులో ఉన్న వారు ఉన్న ప్రధాన బాధ్యతల్లోకి రావాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడటానికి ముందు జోనల్, రేంజి పరిధిలో తహశీల్దార్లు, ఎంపిడివోలు, సిఐలు, ఎస్ఐలు బదిలీలు జరిగాయి. వీరంతా ఈనెలాఖరులోగా తమ స్వస్థలాలకు వెళ్లలకు వెళ్లాలని ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మరో వారం రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రానున్నట్టు తెలిసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో పనిచేసిన వారు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఎన్నికల విధుల నిమిత్తం వెళ్లారు. ఈ జిల్లాల నుంచి దాదాపు 100 మంది వరకు ఉమ్మడి గుంటూరు జిల్లాకు వచ్చారు. వీరందరికీ త్వరలో స్థాన చలనం కలగనుంది.

వైసిపికి చెందిన వారిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి - దుర్గి

మండలంలోని జంగమహేశ్వరపాడులో వైసిపికి చెందిన 12 మందికి చెందిన ఇళ్లను దుండగులు బుధవారం ధ్వసం చేశారు. ఆయా గృహాలకు చెందిన వారు రెండ్రోజుల కిందటే ఇళ్లను ఖాళీ చేసి వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఆ ఇళ్లల్లోకి వచ్చిన దుండగులు ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతోపాటు నిప్పు పెట్టారు. గోడలను పగలగొడ్డారు. ఇది తెలిసిన దుర్గి ఎస్ఐ ఎస్.కోటయ్య పోలీసు సిబ్బందితోపాటు కేంద్ర బలగాలను తీసుకొని ఘటనా స్థలికి చేరుకున్నారు. మండల ఇన్‌ఛార్జి డీఎస్పీ ఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కేసులో 12 మందిని

పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఇళ్లల్లో సామాన్లకు నిప్పు పెట్టారనే సమాచారంతో మాచర్ల నుండి అగ్నిమాపక సిబ్బంది జంగమహేశ్వరపాడుకు చేరుకున్నారు. అయితే అప్పటికే మంటలు అరిపోవడంతో వెనుదిరిగారు.

వీలైనంత త్వరలో నిందితుల అరెస్టు

- ఫలితాల అనంతరం కొన్ని ఘటనలపై కేసులు
- అమలులోనే 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్
- అనవసరంగా బయట తిరిగితే చర్యలు : పల్నాడు ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల ఫలితాల అనంతరం పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనలపై సత్వరం స్పందించడంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు.

▶ 2లో

ప్రజా తీర్పును గౌరవిస్తాను

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైసిపి కోసం, తన కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గంలో గత ఐదేళ్లలో చేసిన అభి వృద్ధిలో తన వెంట నడిచిన వారిని తాను ఎప్పటికీ మర్చిపోలే నన్నారు. గెలిచినా ఓడినా.. తాను ప్రజల మనిషిని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్య కర్తలు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేద న్నారు. సమస్యలపై పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉం డాలని పిలుపు నిచ్చారు.

మంత్రి పదవులెవరికి?

(మొదటి పేజీ తరువాయి)

నాలుగుసార్లు గెలుపొందారు. 1995 నుంచి ఆయన ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో కీలక భూమిక పోషిపస్తున్నారు. 2014-19 కాలంలో మంత్రి పదవి ఆశించినా సాధ్యపడలేదు. ఈసారి అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. మరోసీనియర్ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు కూడా ఈసారి తనకు ఛాన్సు వస్తుందని నమ్మకంతో ఉన్నారు. రాజధాని ప్రాంతం తాడికొండ నుంచి రెండోసారి గెలుపొందిన తెనాలి శ్రావణ్‌కుమార్‌కు దళితుల కోటాలో అవకాశం వస్తుందని ఆయన అనుచరులు భావిస్తున్నారు. అయితే ఉమ్మడి జిల్లాలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబుకు అవకాశం ఇవ్వకపోతే శ్రావణ్‌కుమార్‌కు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. బిసి కోటాలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేరు వినిపిస్తోంది. ఆయన వరుసగా మూడు సార్లు గెలుపొందడం కూడా కీలకంగా మారింది. ఇదిలా ఉండగా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ మంత్రివర్గంలో చేరతారా? పార్టీ వ్యవహారాలు, పాలన వ్యవహారాలు బయట నుంచి నిర్వహిస్తారనే చర్చకూడా పార్టీలో విస్తృతంగా జరుగుతోంది. నాదెండ్ల మనోహర్ తోపాటు నారా లోకేష్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే పల్నాడు జిల్లాలో కన్నా లక్ష్మీనారాయణకు మినహా ఇతరులకు స్థానం ఉండదనే వాదన ఉంది.

వీలైనంత త్వరలో నిందితుల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

యడ్లపాడు, నాదెండ్ల, వినుకొండ పట్టణం, రొంపిచర్ల, నకరికల్లు పోలీస్‌స్టేషన్లను ఎస్పీ బుధవారం తనిఖీ చేశారు. ఆయా స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించడారు. కేసుల్లో ఎంత మంది నిందితులు, వారిలో ఎంతమంది అరెస్టుయ్యారు తదితర వివరాలను పరిశీలించి కేసుల దర్యాప్తుపై స్థానిక పోలీసులకు సూచనలిచ్చారు. ఈ కేసుల్లోని వారు నేర చరిత్ర ఉన్నవారైతే రౌడీషీట్లు ఓపెన్ చేయాలన్నారు.

ఇదిలా ఉండగా ఓట్ల లెక్కింపు ప్రశాతం వాతావరణంలో పూర్తవడంతో అందుకు సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులకు అభినందలు తెలిపారు. అక్కడక్కడా కొన్ని ఘటనలు జరగ్గా వాటిపై కేసులు నమోదు చేశామని, నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని అన్నారు.

ఎవరైనా గొడవలు, అల్లర్లు చేయాలని చూస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసినా, వ్యక్తిగత దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా, వాటిని ప్రచారం చేసిన వారిపైనా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని చెప్పారు. నరసరావుపేట పట్టణం, ఇతర సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు పికెట్లు కొనసాగుతున్నాయని, వివాదాస్పద వ్యక్తులు, రౌడీషీటర్ల మీద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నాయని, ఎవరైనా అనవసరంగా బయట తిరిగితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పోలీసులు వాహనాల తనిఖీ సమయంలో వాహనదారులు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ చూపకుంటే ఆ వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ చెప్పారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్

ప్రజాశక్తి - క్రోసూరు

ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆక్షిత, జ్ఞాన కావ్యశ్రీ, సంజన, మహ్మద్ అసిస్ ప్రతిభ చూపి స్కాలర్‌షిప్‌నకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ మేరీసూజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి నాలుగేళ్లపాటు స్కాలర్‌షిప్ పొందుతారని పేర్కొన్నారు. వీరికి ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్ క్లాసులు, అడ్మిషన్లు ప్రారంభం

మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో ఈనెల ఒకటవ తేదీ నుండి సీనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభమయ్యాయి. బుధవారం నుండి జూనియర్ ఇంటర్ ఆడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఎంపిసి , బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, గ్రూపుల్లో ఒక్కో గ్రూపునకు 40 మంది చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయి. ఇప్పటికే ఎంపికైన వారికి కాలేజీ నుండి ఫోన్లు చేసి పిలిపిస్తున్నారు. జాయినింగ్ కోసం వచ్చే విద్యార్థులు టీసీ, స్టడీ సర్టిఫికెట్, పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు జిరాక్స్, 2 పాస్‌పోర్టు సైజు ఫొటోలు తెచ్చుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

పుస్తకావిష్కరణలో మురళీ కాంత్,గీతాకాంత్

బాలసాహిత్య పుస్తకాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఇటీవల 'బాల సారస్వతం పిల్లల కథలు' పేరుతో ముదిరించిన 5 పుస్తకాలను బుధవారం బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ పాఠశాలలో మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ గీతకాంత్ ఆవిష్కరించారు. తెలుగు రాష్ట్రా లకు చెందిన రచయితలు దాదాపు 317 కథలు పంపగా, వాటిలో బాలలు రచించిన 31 కథలు, బాల సాహితీవేత్తలు రచించిన 88 కథలతో ఐదు పుస్తకాలను ముద్రించారు. తొలి పుస్తకంలో పట్టణానికి చెందిన బాల సాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని పల్లల కోసం రాసిన 'నాలుగు గుండిగలు' కథ ప్రచురితమైంది. ఈ సందర్భంగా మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ పాఠశాల దశ నుంచి విద్యార్థులకు కథలు చదవడం నేర్పించడం ద్వారా వారిలో సామాజిక విలువలు పెరుగుతాయన్నారు. హకీం జానీ రచనను ఆయన అభినందించారు. గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం 11, 12 తరగతులలో తన కథలను పాఠ్యాంశంగా చేర్చిన విషయాన్ని హకీంజాని గుర్తు చేశారు. పుస్తకావిష్కరణలో ఉపాధ్యాయులు డి పావని, ఎ.ఉషారాణి పాల్గొన్నారు.

ప్రశాంతంగా లెక్కింపుపై ప్రశంసలు

రాళ్లు రువ్వినవారిపై కేసులు, రౌడీషీట్లు

పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్

ప్రజాశక్తి - వినుకొండ

ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరగడ వల్ల పోలీస్ ఉన్నతాధికారుల నుండి అభినందనలు వచ్చాయని పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ చెప్పారు. వినుకొండకు బుధవారం వచ్చిన ఎస్పీ స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఒక్క చిన్న సంఘటన కూడా తావు లేకుండా ప్రశాంతంగా జరిగిందన్నారు. లెక్కింపు అనంతరం పల్నాడు జిల్లాలో శిలాఫలకాలు ధ్వంసం, పార్టీలో చేరారని వారి ఇంటిపై రాళ్లు రువ్వటం వంటి చిన్నచిన్న సంఘటనలు జరిగాయని, వారిపై కేసులు నమోదు చేసి అరెస్టుతో పాటు రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. 144 సెక్షన్ అమలులో ఉందని చిన్న సంఘటనలకు పాల్పడ్డ వారినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటికి పోలీస్ పికెట్, మొబైల్ పోలీసింగ్ నడుస్తుందన్నారు. వినుకొండ పట్టణం పల్నాడు రోడ్డులోని బ్రహ్మానాయుడు కళ్యాణ మండపంపై రాళ్లు రువ్విన వారిని గుర్తించామని, వారిపైనా కేసులు నమోదు చేశామన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు

మానవుని స్వార్థపూరిత చర్యల కారణంగా గతంలో ఎన్నడూ లేనంతగా అతిపెద్ద సంక్షోభాన్ని పర్యావరణం ఎదుర్కొంటుందని విశ్రాంత ఇంజినీరు సదాశివం అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కాలుష్యం వల్ల సమస్త జీవులే కాకుండా పరిణామక్రమంలో ఎంతో విలువైన పాత్ర పోషించిన భూమి, అడవులు, గాలి వంటి సహజ వనరులు తమలోని సహజత్వాన్ని కోల్పోతున్నాయని అన్నారు.

అత్యంత వేగంగా క్షీణిస్తున్న భూవనరులను సంరక్షించుకోవటానికి ప్రపంచ దేశాలను సమాయత్తం చేసేందుకు వీలుగా 2024 సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను మన భూమి-మన భవిష్యత్ అనే నినాదంతో జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ కోరిందన్నారు. భూమిని క్షీణత నుండి కాపాడు కోవటానికి, ఇప్పటికే క్షీణతకు గురైన భూమిని శుద్ధిచేసి పునరుద్ధరించుకోవటానికి ప్రపంచ దేశాలన్నీ చిత్తశుద్ధితో కృషి చేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో పి.ఎస్.మూర్తి, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, వై.మల్లిఖార్జునరావు, జగదీష్ ప్రసంగించారు.

మాట్లాడుతున్న సదాశివం

ఓటమి శాశ్వతం కాదు : బ్రహ్మానాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజ లిచ్చిన తీర్పును గౌరవిస్తున్నా మని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అన్నారు. ఈ మేరకు తన నివాసం నుండి బుధవారం వీడియోను విడుదల చేశారు. ప్రజలకు అనేక విధాలుగా మేలు చేశామని, తాగునీటి సమస్యతో పాటు అనేక సమస్యలను పరిష్కరించామని చెప్పారు. తనకు ఓటేసిన వారికి ధన్యవాదాలు చెప్పడంతోపాటు ఎమ్మెల్యేగా గెలిచిన జివి ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు. వినుకొండను అభివృద్ధి చేస్తూ, ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. ఓటమి శాశ్వతం కాదని, వైసిపి శ్రేణులు సమన్వయం పాటించాలని సూచించారు. ఎవ్వరూ అధైర్యపడొద్దని, తాను అన్నివేళలా అందుబాటులో అండగా ఉంటానని అన్నారు.

ప్రకాశం బ్యారేజీ సమీపంలో చెత్తను తొలగిస్తున్న కళాశాల విద్యార్థులు, నందిగామ కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా జడ్జి డి శేషయ్య

చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి, విజయవాడ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అన్నారు. ఆ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కష్ణానది ఒడ్డున ప్రకాశం బ్యారేజీ సమీపంలోని కొవిడ్ పార్క్ వద్ద అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి నది ఒడ్డున ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా సాంకేతిక వికాసం నేపథ్యంలో అనేక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఆ క్రమంలో విలాస వస్తువుల నుంచి వచ్చే వివిధ వాయువులు లేదా ఇతర కాలుష్యాల నుంచి పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదం వాటిల్లు తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటుగా సాధ్యమైనంత వరకూ కాలుష్యాన్ని విడుదల చేసే వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా నదీజలాలు కలుషితం కాకుండా అందరూ కషి చేయాలన్నారు. మంచినీరు కలుషితం కావటం వలన ఇటీవల నగరంలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు వాటిపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ టీ విజయభాస్కర్ నిర్వహించారు.

ప్రజాశక్తి- నందిగామ : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎన్టీఆర్ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి డి శేషయ్య పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నందిగామ కోర్టు ఆవరణలో నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి డి శేషయ్య మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టాల న్నారు. గుడ్డ. నారతో చేసిన సంచులనే వాడాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన శైలి అలవర్చు కోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ భావితరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాల ని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యా సాగర్, కార్యదర్శి అద్దంకి మని బాబు, న్యాయవాదులు మట్టా ప్రసాద్, బొందలపాటి రామకష్ణ, బాస్కరరావు, శర్మ, నారాయణ రావు, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

గురజాల చరిత్రలోనే యరపతినేనికి భారీ మెజార్టీ

- ఎమ్మెల్సీ జంగా, ప్రధాన నాయకులు పార్టీ మార్పుతో కాసుకు తప్పని ఓటమి
- యరపతినేని సూపర్ సిక్స్‌కు ప్రజలు బ్రహ్మరథం

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం నుండి టిడిపి తరుపున వరసగా ఏడవసారి పోటీ చేసిన యరపతి నేని గురజాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మోజార్టీతో యరపతి నేనికి గురజాల ప్రజలు పట్టంగట్టారు. ఈ నియోజకవర్గం నుండి 7 సార్లు పోటీ చేసిన యరపతినేని 1994, 2009,2014 ,2024తో కలిపి మొత్తం 4 సార్లు శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. 1994లో 23,967, 2009లో 10,021, 2014లో 7,187, 2024లో 29,486 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. గతంలో గురజాల నియోజకవర్గంలో ఏ శాసన సభ్యునికి రాని మోజార్టీ ఆయనకు లభించింది. గురజాల నియోజ కవర్గంలో యరపతినేని టిడిపి ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో పాటుగా గురజాల నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ఆయనకు విజయానికి దోహదపడ్డాయి. ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఈ నియోజక వర్గంలో 22 రౌండ్లు ఉండగా తొలి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు ఆయన అధిక్యతలో ఉన్నారు. గురజాల మండలంలో వైసిపికి 20,557 ఓట్లు రాగా టిడిపికి 27,032 ఓట్లతో 6,475 మెజార్టీ సాధించారు. దాచేపలి మండలంలో వైసిపికి 23,730 ఓట్లు రాగా టిడిపికి 31,805 ఓట్లతో 8,075 మెజార్టీ వచ్చింది. మాచవరం మండలంలో వైసిపికి 16890 ఓట్లు రాగా టిడిపికి 20,335 ఓట్లతో 3,445 మెజార్టీ లభించింది. పిడుగు రాళ్ళ మండలంలో వైసిపికి 21,611 ఓట్లు రాగా టిడిపికి 22,821 ఓట్లతో 1,210 మెజార్టీ, పిడుగురాళ్ళ పట్టణంలో వైసిపికి 15,105 ఓట్లు రాగా టిడిపికి 24,965 ఓట్లతో 9,860 మెజార్టీ సాధించారు.

వైసిపి ఓటమికి ప్రధాన కారణాలు

గురజాల నియోజకవర్గంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి 2024లో అదే జోరు కొనసాగించలేక పోయింది.వైసిపికి గతంలో గురజాల నియోజకవర్గం నుండి రెండు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైన జంగా కృష్ణమూర్తి (ప్రస్తుత ఎమ్మెల్సీ)2024లోవైసిపి ఓటమికి ఒక ప్రధాన కారణంగా చెప్ప వచ్చు. వైసిపి ఆవిర్భావం నుండి ఆ పార్టీకి తోడుగా ఉన్న కృష్ణమూర్తికి, స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సరైన ప్రాధా న్యత ఇవ్వడం లేదని తనకు పలుమార్లు అవమాన పరి చారని జంగా బాహాటంగానే మీడియా ముందు వాపోయారు. పార్టీలో తనకు పదవులు పేరుకే ఉన్నాయని, పదవిలో ఉండి కూడ తన వారికి ఏమి చేయ లేకపోతున్నాని ఆయన పలుమార్లు ఆవేదన వ్యక్త చేశారు. రాష్ట్ర బిసి నాయుకులగా పనిచేసిన జంగా కృష్ణ మూర్తి 2024 సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న సమయంలో టిడిపిలో చేరి యరపతినేని గెలుపునకు కృషి చేశారు. తనతో పాటు కొందరు నాయకులు వైసిపిని వీడడంతో వైసిపికి గడ్డు పరిస్థితి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో గురజాల నియోజవర్గంలో వైసిపి ఓటమికి సొంత నాయకులే తమ పార్టీని వీడటం, ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే వైసిపిలో అధికారం చేయడం వల్ల ఓటమి పాలైందని ప్రజలు చర్చించు కుంటున్నారు.

సచివాలయ సామగ్రి ధ్వంసం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొచ్చర్ల గ్రామ సచివాలయం తాళాలు పగలగొట్టి లోపల సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ మేరకు పంచాయతి కార్యదర్శి తిరుపతయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు. ఈ నెల 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడే సందర్భంలో గ్రామంలో కొందరు ఆకతాయిలు మూసి ఉన్న సచివాలయం తాళాలు పగలగొట్టి లోపల ఉన్న ఎల్ఈడి మానిటర్,ల్యాప్ టాప్, సిపియు ధ్వంసం చేయడంతో పాటు, సర్పంచ్ కుర్చీని ధ్వంసం చేసి ఆ తర్వాత దహనం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ళ లో కారు ధ్వంసం ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఫిరోజ్ తెలిపారు. గ్రామానికి చెందిన పులుకూరి వెంకట్రావు కారులో ఎస్సీ కాలనీ వైపు వెళుతుండగా కాలనీవాసులు ఆ కారుని అడ్డగించి కర్రలు,రాళ్లతో దాడి చేయడంతో కారు అద్దాలు పగిలిపోయినట్లు ఫిర్యాదు చేశారని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కత్తులతో బెదిరించి నగదు, నగలు అపహరణ

ప్రజాశక్తి - నూజెండ్ల

మండలంలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. మండల కేంద్రంలోని యోగిరెడ్డి ఇంటో వారు నిద్రిస్తున్న సమయంలో దుండగులు తలుపులు కొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం వారికి కత్తులు చూపించి బీరువాలోని రూ.15 లక్షల నగదు, సూమారు 30 సవర్ల బంగారం వస్తువులు అవ వారించుకొని వెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, 15 రోజుల క్రితం, మరో ఇంట్లో, ఒక ఆలయంలో, నగదు, నగలు అపహరణకు గురయ్యాయి.

చోరీ జరిగిన భవనం

కూటమి విజయంతో సంబరాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కూటమి భారీ విజయం సాధించడంతో టిడిపి, జనసేన నేతలు బుధవారం విజయపురిసౌత్‌లో సంబరాలు జరుపున్నారు. కేక్ కట్ చేశారు. అనంతరం టిడిపి నాయ కుడు డాక్టర్ ఎన్.బసివిరెడ్డి మాట్లాడారు. అప్పల రాజు, వెంకటేశ్వర్లు, సత్తిబాబు, దేవుడు, చరణ్, ధనుంజయరావు, శివ,రేఖా నాయక్, సీతా నాయక్, అశోక్, షాజీర్, పవన్, బాలస్వామి, లతీఫ్, కృష్ణ, రాజేష్, వై.నరసింహులు, సత్య కృష్ణా రెడ్డి,నాగేంద్రబాబు,రంగా,రాజేష్ పాల్గొన్నారు.

అప్పులు బాధ తాళలేక .. జోసిల్ కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - మేడికొండూరు

అప్పుల బాధ తోడు లేక జ్యోతి కంపెనీ ఉద్యోగి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పేరేచర్ల కైలాసగిరి కొండ వద్ద బుధవారం జరిగింది. చేబ్రోలు మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన దాసరి కళ్యాణ చక్రవర్తి తన భార్య అనిత తో కలిసి ఉపాధి నిమిత్తం పేరేచర్లకు వచ్చారు. పేరేచర్ల ఆంధ్ర షుగర్ క్వార్టర్స్ లో నివాసం ఉంటూ జోసిల్ కంపెనీలో ఉద్యోగ. చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. షేర్ మార్కెట్లలో పెట్టుబడి పెడుతూ నష్టాల పాలయ్యాడు. అప్పులు విషయం తెలుసుకున్న భార్య అనిత నెల రోజుల క్రితం తన భర్తను వదిలిపెట్టి పుట్టింటికి వెళ్ళింది. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక కైలాసగిరి సమీపంలోని కొండ వద్ద చెట్టుకి ఉరి వేసుకొని దాసరి కల్యాణ చక్రవర్తి(45) అక్కడికక్కడే బలవన్మరణం చెందాడు. కైలాసగిరి కొండ సమీపంలోని కొందరు చెట్టుకి వేలాడుతున్న వ్యక్తిని చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన కు గల కారణాలు తెలుసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు.

చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కళ్యాణ్ చక్రవర్తి

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
-1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.
-బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-06-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 320.73 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు :డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Mahesh-Cell : 80088 12798

పట్టాదారు పాస్‌బుక్ పోయినది

గుంటూరుజిల్లా, మంగళగిరి మండలం, నూతక్కి రెవిన్యూ గ్రామంలో నాకు య. 4.04 సెంట్లు భూమి కలదు. సదరు భూమి తాలూకు మంగళగిరి యం.ఆర్.ఓ. గారు జారీ చేసిన పట్టాదారు పాస్‌బుక్ నెం. 78024 రు గల పుస్తకము కొల్లిపరలోని నా గృహము నుండి కొల్లిపర పి.ఎ.సి.ఎస్.నకు రుణము దాఖలు చేయుటకు మోటారు బైక్ మీద వెళ్లు సమయంలో మిస్ అయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
కొల్లి ఉమ, భర్త : భాను ప్రశాంత్‌రెడ్డి,
కొల్లిపర గ్రామం, కొల్లిపర మండలం,
గుంటూరుజిల్లా.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 20/2023 in O.S. No. 182/2018
బిట్వీన్:
Reddy Saraswathi.... డిహెచ్ఆర్
ఎదిరి
Maddala Siva Naga Malleswari ..... జెడిఆర్
To,
Maddala Siva Naga Malleswari, W/o Srinivasa Rao, Chinaparimi Village, Tsundur Mandal, Guntur District.

పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 22-6-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 22-6-2024.

సిహెచ్.మైఖేల్
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98487 69420.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 885/ 2022
Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by it's Chief Manager ....Plaintiff
And
Manga Srinivasa Rao ..... Defendant
To.
Manga Srinivasa Rao,S/o.Kantha Rao, R/o. # 68-18-1346/1, 9 th line, L.R.Colony, Sangadigunta, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:28-06-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:28-06-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):GUNTUR
O.S.No: 761/2014
Between:
KHATIZA BEGUM & Others ... Plaintiffs
AND
PATHAN SHA ALI KHAN(died)& Others ...Defendants
To,
D-8: SYED ZUBAIDA, D/o.PATHAN SHA ALI KHAN, R/o.Ashuma Medicals Upstairs 2nd floor, Bara Imam Panja Street, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో 8వప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 21-06-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-06-2024

సయ్యద్ నబి జిలానీ,
వాదులు తరపు అడ్వకేట్,
గుంటూరు.సెల్: 98481 24646

వేలం ప్రకటన
In The Court Of The IV Addl. Civil Judge (Senior Division):: Guntur
EP No.273 / 2019 in OS No. 75 / 2018
Between:
Arla Narendra Kumar ...DHR
And
Burri Ramana. ...JDR

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్ తాలూక అయిటం నెం.1 ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.01-07-2024**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.కోర్టు వారి షరతులకు లోబడి వేలంపాట జరుగును.

Schedule: Item No.1: Property situated at Guntur District, Chebrolu Sub District- Lemellapadu Village, D.No.3/IA2, an extent of Ac.0.50 cents of dry land is bounded by: **East :** Land of Paruchuri Vijaya Lakshmi, **South:**Land of Bhimineni Ankeswara Rao, **West:**Drainage canal,**North:**Land of Ravipati Nageswara Rao within the above boundaries an extent of Ac.0.50 cents of dry land. No encumbra nces.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
మార్కెట్ విలువ : Rs.4,62,500/-,
డి.హెచ్.ఆర్.విలువ : Rs.5,00,000/-
అమీనా విలువ :Rs.8,00,000/-
వేలం తేది: 01-07-2024 ,
ఫర్ దర్ హియరింగ్: 15-07-2024.

లంకా విజయ కుమార్, లంకా వంశీ కృష్ణ,
డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాదులు,
2వ లైను, రవీంద్ర నగర్,గుంటూరు,సెల్: 90305 95227

వేలం ప్రకటన
IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
E.P.No. 8 / 2020 in OS No. 210 / 2018
Between:
Choppavarapu Venkateswarlu ....DHR
And
Shaik Fathimoon & Others ....JDR's

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్స్ తాలూక ఆస్తిని వేలంవేయు టకు శ్రీ కోర్టు వారు **ది.04-07-2024**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాట జరుగును.

Schedule: Guntur Dt., Guntur Sub.Dt. Guntur Municipal Corporation Area, Lalapet, Old Ward No.8, New Ward No.9, Plot No.3, T.S.No.224, Door No.18-8-21, Assessment No.16860, eastern side extent of 65sq.yards of site with RCC building built there with three rooms out of Ac.0.05 cents being bounded by:**East:**Property belongs to Shaik Naseer Ahammed, **South:**Property belongs to Shaik Babu,**West:** Municipal Road, **North:**Property belongs to Challa Prasanna Lakshmi and others. Within the above boundaries an extent of 65 sq.yards of site including RCC building with 3 rooms with all appurianances, fixtures and fittings thereon.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి. హెచ్.ఆర్ విలువ రూ. 10,00,000/-
అమీనా విలువ రూ. 20,00,000/-
వేలం వాయిదా ది. 04-07-2024
ఫర్దర్ హియరింగ్ ది. 18-07-2024.

డి. నాగబాబు, డి.హెచ్.ఆర్ .తరపు న్యాయవాది ,
గుంటూరు, సెల్: 9440759153

విధ్వంసం మన విధానం కాదు : కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విధ్వంసం మన విధానం కాదని, ఎవరూ కక్షసాధింపు చర్యలకు పాల్పడవద్దని టిడిపి శ్రేణులకు సత్తెనపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కన్నా లక్ష్మీనారాయణ బుధవారం మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన అంతంకోసం అలుపెరుగని పోరాటం చేసిన కూటమి పార్టీల శ్రేణులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకునికి ధన్యవాదాలు తెలిపారు. క్రమశిక్షణకు టిడిపి మారుపేరని, ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. తాను నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తాననని చెప్పాడు.



పుల్లారావు గెలుపు సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తాజా ఎన్నికల్లో పత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఎన్నడూ లేనంత మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఆయన అభిమానులు, నాయకులు బుధవారం స్థానిక చీరాల రోడ్డులో గల బాపూజీ వృద్ధాశ్రమంలో పేదలకు ఆహార పంపిణీ చేశారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి గణేష్, పూసల కోటేశ్వరరావు, కీర్తి రవి, కొమ్మినేని హరిబాబు మాట్లాడుతూ పుల్లారావు విజయం చిలకలూరిపేట ప్రజల విజయమని, భవిష్యత్తులో ఆయన ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

కక్షలు మానుకుని అభివృద్ధి చేయండి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధిపై కక్షలకు అవకాశం ఇవ్వకుండా దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. తాజాగా ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిచిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులుకు అభినందనలు తెలిపారు. వరికపూడిశెల ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో కోటేశ్వరరావు, షకీర్ అలీ, నాజర్‌వలి పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్-2023 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ బి.రవినాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన పరీక్షలో తమ పాఠశాలకు చెందిన షేక్ రాఫియా తబుస్సన్ 122 మార్కులు, ఉప్పు శ్రీకష్ణ చైతన్య 117 మార్కులు, పోలిశెట్టి రమ్య111 మార్కులు, పేరుపోగు శైలు 110 మార్కులు, డి.జ్యోత్స్న చౌడేశ్వరీ 110 మార్కులు సాధించారని పేర్కొన్నారు. వీరంతా స్కాలర్‌షిప్‌నకు అర్హత సాధించారని తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామసులు అభినందించారు.

క్షేత్రస్థాయిలో నిలిచి.. రికార్డు మెజార్టీతో గెలిచి..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎమ్మెల్యేగా ఎన్నిక ధ్రువపత్రం అందుకుంటున్న అరవిందబాబు

తొలిసారి ఓడినా రెండోసారి కూడా పోటీలో నిలిచి ఎమ్మెల్యే కావాలనే తన కలను డాక్టర్ చదలవాడ అరవిందబాబు సాకారం చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినా పట్టు వదలకుండా క్షేత్రస్థాయిలో నిలబడిన ఆయన టిడిపి పిలుపునిచ్చిన పలు ఆందోళనలను చురుగ్గా నిర్వహించడంతోపాటు స్థానిక అంశాలపైనా పోరాడి ప్రజల్లో ఆదరణ చూరగొని 20,406 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచారు. నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 2,32,778 ఓట్లు ఉండగా 1,88,701 ఓట్లు పోలయ్యాయి. వీటిలో కూటమి తరుపున టిడిపి అభ్యర్థిగా అరవిందబాబుకు 1,03,167 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి 82,761 ఓట్లు, ఇండియా వేదిక తరుపున కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మహబూబ్ బాషాకు 1781 ఓట్లు వచ్చాయి.

టిడిపి ఆవిర్భావం నుండి మొన్నటి వరకు 10 సార్లు అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. టిడిపి అభ్యర్థులు 1983 నుండి 1999 వరకు 5 సార్లు వరుసగా విజయం సాధించిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు సాధించిన అత్యధిక మెజార్టీ 14,577 ఓట్లు. 2004, 2009 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో రెండుసార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైసిపి విజయం సాధించాయి. నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుండి 20 ఏళ్ల తర్వాత గెలిచిన టిడిపి గతానికి మించి మెజార్టీ సాధించడంతో గమనార్హం. కమ్మ, రెడ్డి సామాజిక తరగతులకు బలమైన కేంద్రంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఆయా సామాజిక తరగతుల నుండి పలువురు టిడిపి టిక్కెట్ కోసం పోటీ పడినా అరవిందబాబు టిక్కెట్ దక్కించుకున్నారు. దీనిపై కొందరు పెదవివిరిచినా చివరికి వారు సైతం టిడిపి విజయం కోసం పని చేసేలా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, అధిష్టానం సఫలీకృతమైనట్లు తాజా విజయంతో తెలుస్తోంది.

శుభాకాంక్షలు చెప్పేందుకు భారీగా..

ఇదిలా ఉండగా ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ అరవిందబాబును కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు టిడిపి శ్రేణులు బుధవారం ఉదయం నరసరావుపేటలోని టిడిపి కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. దీంతో అరవిందబాబు ఉదయం 8 గంటలకే కార్యాలయానికి రాగా అభిమానులను అదుపు చేయలేని పరిస్థితి పోలీసులకు తలెత్తింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో తిరిగి వెళ్లాలని అరవిందబాబును పోలీసులు కోరారు. దీంతో ఆయన ప్రకాష్ నగర్‌లోని తన ఇంటికి వెళ్లారు. ఇది తెలుసుకున్న టిడిపి శ్రేణులు వేలాదిగా ఆయనింటికి రావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు రొంపిచర్ల మండలంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పులుకూరి జగ్గయ్య, పల్లెల నాగిరెడ్డి ఆధ్వర్యంలో రొంపిచర్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బాణసంచా కాల్చారు.

సర్వే నిర్వాహకునికి సత్కారం

పత్రికా విలేకరిగా ఉంటూ ఏ.కె పేరుతో సర్వే చేసిన అలీఖాన్ అంచనాలకు దగ్గరగా ఫలితాలు వచ్చాయని డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. అలీఖాన్‌ను కలిసి సత్కరించారు. కూటమి 130 పైగా స్థానాల్లో అధికారంలో వస్తుందని ఏ.కె సర్వే వెల్లడించిందని చెప్పారు. పెద్దపెద్ద సర్వే సంస్థలు సైతం వాస్తవానికి దగ్గరగా సర్వే వివరాలు ఇవ్వలేకపోయారని అన్నారు.

పోలీసుల తీరుతో పాల కోసం తిప్పలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పాలు, పెరుగు, ఇతర నిత్యావసర సరుకులు కోసం సత్తెనపల్లి పట్టణంలో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా పట్టణంలో 144 సెక్షన్‌ను విధించి దుకాణాలు మూసివేయించారు. మూడ్రోజులుగా దుకాణాలు మూతపడటంతో నిత్యావసర సరుకులు కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సర్వీసులైన మెడికల్, పాలు, కూరగాయలు మినహాయించాల్సి ఉండగా పోలీసులు అత్యుత్సాహంతో పాల విక్రయ పాయింట్లనూ మూయించారు. ఓట్ల లెక్కింపు రోజు కూరగాయలు మార్కెట్‌ను కూడా బంద్ చేయించారు. దీంతో జనం అగచాట్లు అన్నీఇన్ని కావు. పాల బూత్‌లను మూయించిన పోలీసుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆస్పత్రుల్లోని రోగులు కూడా పాల కోసం నానా అగచాట్లు పడగా పోలీసులకు మామూళ్లు ఇవ్వకపోవడంతోనే పాల్ బూత్‌లను మూయించారనే ఆరోపణలు వస్తున్నాయి.

మూతబడ్డ పాలబూత్

చంద్రబాబు సహకారంతో వరికపూడిసెల పూర్తి

- గుట్కా, గంజాయి, రౌడీయిజాన్ని నెలరోజుల్లో తరిమేస్తాం -
- అండగా నిలిచిన శ్రేణులు, ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు : జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

విలేకర్లతో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు

రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని గుర్తుంచుకునే ప్రజలు కూటమికి అఖండ విజయం అందించారని, ఇది ప్రజా విజయమని వినుకొండ ఎమ్మెల్యేగా ఎన్నికైన జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కుక్కలు చింపిన విస్తరిలా అయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, అభివృద్ధి పథంలో నడిపించడమే చంద్రబాబు ముందున్న సవాలని అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల్ని ఆహ్వానించడం, సులభతర వాణిజ్యంలో రాష్ట్రాన్ని మళ్లీ నంబర్-1 స్థానంలో చంద్రబాబు నిలబెడతారనే విశ్వాసం అందరికీ ఉందన్నారు. తాగునీటి సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తారన్నారు. పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలుగా గెలిచిన వారమంతా ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీనిచ్చారు. తాను గెలవడానికి మాజీ ఎమ్మెల్యే మక్కెనతో సహా కూటమి పార్టీల శ్రేణులు కొండంత అండగా నిలిచారని, ప్రజలు ఆశీస్సులు మరచిపోలేనివని కృతజ్ఞతలు తెలిపారు. వరికపూడిశెల, గోదావరి-పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయడానికి చంద్రబాబు సహకారం తీసుకుంటామని చెప్పారు. ఎన్‌ఎస్పీ మైదానంలో టిటిడి కళ్యాణ మండపం, షాదీఖానా, గుర్రం జాషువా గ్రంథాలయం, ఎస్సీ, బీసీ భవనాలతో పాటు పెద్ద స్టేడియం, నంబర్‌వన్ పార్కు వంటివన్నీ తన కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. గుట్కాలు, మట్కాలు, గూండాయిజం, రౌడీయిజాన్ని నెలరోజుల్లో తరిమేస్తామన్నారు. ప్రస్తుతానికి సంబరాలు, ఊరేగింపులు వద్దని, చంద్రబాబు సిఎంగా ప్రమాణస్వీకారం చేశాక చేసుకుందామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ జీవీ ఆంజనేలయులు త్వరలోనే మంత్రి కూడా అవుతారని ఆకాంక్షించారు. వినుకొండ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశారని, శాశ్వత తాగునీటి పథకం, ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుతోపాటు వరికపూడిశెల ప్రాజెక్టు కూడా పూర్తవుతుందని అన్నారు.

అంబరాన్నంటిన టిడిపి శ్రేణుల సంబరాలు

స్వీట్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి మంగళగిరి

సార్వత్రిక ఎన్నికల్లో నారా లోకేష్ భారీ విజయం సాధించడంపై మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఆధ్వర్యంలో 13వ వార్డులో టీడీపీ నాయకులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. బుధవారం 13వ వార్డులో షేక్ రియాజ్ సహకారంతో ప్రతి ఇంటింటికి స్వీట్ బాక్సులు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య మాట్లాడుతూ 39 ఏళ్ల తరువాత మళ్లీ మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కారంపూడి అంకమ్మరావు, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇబ్రహీం, మంగళగిరి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, ఇస్లామిక్ ఫ్రంట్ కన్వీనర్ షేక్ అక్రం, 13వ వార్డు పార్టీ అధ్యక్షుడు షేక్ అమీర్, సీనియర్ నాయకులు షేక్ జీలాని, షేక్ బాషా, షేక్ మునిరా, తమ్మిశెట్టి హరికష్ణ, షేక్ అన్వర్. షేక్ రజాక్. షేక్ ఇబ్రహీం, షేక్ సమీర, షేక్ సూరజ్, షేక్ షారుక్, షేక్ అరాఫత్, షేక్ అసిఫ్, షేక్ ఆరిఫ్, షేక్ ఇంతియాజ్, షేక్ కరీముల్లా, షేక్ ఇబ్రహీం సాయిల్, షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని టి.ఎన్.టి.యు.సి. ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి విజయంపై సంబరాలు చేసుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా విశ్వవిద్యాలయంలోని ప్రధాన ముఖ ద్వారం వద్ద కేకును కట్ చేశారు . ఈ సందర్భంగా ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలిపారు. అదేవిధంగా టి.ఎన్.టి.యు.సి. విశ్వ విద్యాలయ అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్ మాట్లాడుతూ టీడీపీకి ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రజలకు, ఉద్యోగస్తులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య వారధిగా టి.ఎన్.టి.యు.సి. పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు హదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు . రాబోయే మంత్రివర్గంలో ఆయనకు స్థానం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం టి.ఎన్.టి.యు.సి. ఆధ్వర్యంలో వర్సిటీలోని అన్ని విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులను కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆచార్య రామ్ చంద్రన్, సి ఎస్ ఆర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మండూరి వెంకటరమణ, ఉద్యోగులు నూతక్కి వెంకటేశ్వర్లు, నేలపాటి నాగేశ్వరరావు,ఎన్.శ్రీనివాసరావు, ఎన్ కోటేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అభిషేక్,ఆరే గోపి, శరత్ యాదవ్,వి.గోపి,కనకరాజు, శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల విజయ దుందుభి మోగించిన శుభ సందర్భంగా "విజయోత్సవ" ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల టీడీపీ, అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, కుంచనపల్లి టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, తాడేపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటిఅశోక్,తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కష్ణ వందన,మరియు కుంచనపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో విజయోత్సవాలు

నూతన ప్రభుత్వానికి పెన్షనర్స్ అసోసియేషన్ అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు చారిత్రాత్మక తీర్పునిచ్చారని అని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, జి.ప్రభుదాసు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణస్వీకారం చేయనున్న నారాచంద్రబాబునాయుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తీర్పులో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారన్నారు.నూతన ప్రభుత్వానికి, పెన్షనర్లు అందరూ అందరూ పూర్తి సహకారం అందిస్తారన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు ఇవ్వటం, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

తాడికొండ నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన తెనాలి శ్రావణ్ కుమార్ కు అమరావతి దళిత జెఎసి, నియోజక వర్గ టిడిపి నాయకులు పులి చిన్నా అభినందనలు తెలిపారు. బుధవారం గుంటూరు లోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో చిన్నా తో పాటు మరికొంత మంది టిడిపి నాయకులు శ్రావణ్ కుమార్ కు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా నియోజక వర్గ, అమరావతి రాజధాని అభివద్ధికి కషి చేస్తారని ఆశిస్తున్నామని చిన్నా ఈ సందర్భంగా అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని శ్రావణ్ కుమార్ చెప్పారు.

ప్రజాశక్తి- తాడికొండ

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు శాసనసభ్యులుగా ఎన్నికైన కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం తన స్వగ్రామం తాడికొండ విచ్చేశారు. గ్రామంలోని అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం తొలిసారిగా తాడికొండ రావడంతో పలువురు శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. తల్లి కొలికపూడి మంగమ్మకు పాదాభివందనం చేశారు. కొద్దిసేపు గ్రామస్తులతో గడిపి అనంతరం తిరిగు ప్రయాణమైయ్యారు.

లోకేష్ ఇంటికి బారులు తీరిన అభిమానులు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా గెలుపొందిన నారా లోకేష్ ఇంటికి మంగళవారం ప్రజలు బారులు తీరారు. తాడేపల్లి, దుగ్గిరాల, మంగళగిరి మండలాల నుంచి ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు. ముఖ్యకార్యకర్తలను ఆయన పేరుపేరున పిలిచి కృతజ్ఞతలు చెప్పారు. పెద్దసంఖ్యలో అభిమానులు తరలిరావడంతో అమరావతి కరకట్ట ప్రాంతంలో జనసందడి నెలకొంది.

మాట్లాడుతున్న ఘంటసాల శ్రీనివాసరావు

నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టితో గెలుపొంది నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న నారా చంద్రబాబునాయుడికి ఎపిఎన్‌జిఒ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎపిఎన్‌జిఒ హోంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ, సాంకేతిక అంశాలలోనూ పూర్తి సహకారాలు అందించిన ఎన్నికల కమిషన్‌కు, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్లుగా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు చేశారని అన్నారు. నూతన ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించాలని కోరారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కురాకుల శ్రీనివాసరావు, ఎ.శ్యామ్ సుందర్ శ్రీనివాస్, గుంటూరు నగర అధ్యక్షులు ఎస్.పి.ఎస్ సూరి, కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమికి కారణాలను సమీక్షిస్తాం

మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

ప్రజాశక్తి - తెనాలి

రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమికి కారణా లను పునః పరిశీ లిస్తామని మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక ఐతానగర్లోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా మెరుగైన పరిపాలన అందించామని, సంక్షేమం ప్రతి పేదవాడి దగ్గరకు చేర్చానని అన్నారు. అయినా ఓటమి తప్పులేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు డీలాపడడం సరికాదని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఓడినా ప్రజలతోనే ఉంటామని, తిరిగి పార్టీని బలోపేతం చేసుకునే విధంగా కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగుతామని శివకుమార్ అన్నారు. కచ్చి తంగా రాజకీయాల్లో ప్రజా తీర్పును గౌరవించా లన్నారు. పార్టీ శ్రేణులు నిరుత్సాహ పడకుండా ధైర్యం వహించాలని కోరారు.

8వ తేదీ నుండి ఆర్టీసీ బస్‌పాస్‌లు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు, వికలాంగులకు, సీజన్‌పాస్ హోల్డర్లకు ఎపి ఎస్ఆర్‌టిసి ఇచ్చే బస్‌పాస్‌లకు సంబంధించి పాత సాఫ్ట్‌వేర్‌కు బదులు, కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నందున జూన్ 6, 7 తేదీ ల్లో గుంటూరు-2 డిపోలో బస్‌పాస్‌లు జారీ నిలిపి వేస్తున్నట్లు డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 8వ తేదీ నుండి బస్సు పాస్‌లు యాథావిధిగా కౌంటర్‌లో ఇవ్వటం జరుగు తుందని, కావున ప్రయాణికులు సహకరించాలని కోరారు.

అన్నిపత్రాలూ ఇస్తే 20 రోజుల్లోనే పెన్షన్

పిఎఫ్ రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ వెల్లడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నెలవారీ సక్రమ చెల్లింపులతో పాటు తగిన పత్రాలు అందజేస్తే 58 సంవత్సరాలు నిండిన సభ్యులకు కేవలం 20రోజుల్లోనే పెన్షన్ మంజూరు చేస్తామని ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ చెప్పారు.పలు దినపత్రికల్లో 40ఏళ్ల పాటు పనిచేసిన సీనియర్ జర్నలిస్టు కొమ్మాలపాటి శరశ్చంద్ర జ్యోతిశ్రీకి బుధవారం తమ కార్యాలయంలో పెన్షన్ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ కమిషనర్ రాజేష్ మాట్లాడుతూ.. 58ఏళ్ల వయసులోపు కనీసం 12నెలల పాటు సంస్థ యజమాని, సభ్యుని షేరుధనం చెల్లింపులు జరిగి వుంటే పెన్షన్ కు అర్హులవుతారని తెలిపారు. రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్.. ఇలా కేటగిరి ఏదైనా కనీసం 20మంది ఉద్యోగులు కలిగిన సంస్థలన్నీ పిఎఫ్ సేవల పరిధిలోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కనీసం 12నెలల చెల్లింపులు జరిగి సర్వీసులో వుంటూ అకాల మరణానికి గురైన సభ్యునికి 7లక్షల రూపాయల బీమా సొమ్ము, అలాగే పిఎఫ్ సభ్యత్వం కలిగి కనీసం రెండు మాసాల పాటు చెల్లింపులు జరిగి వుంటే రెండున్నర లక్షల రూపాయల వరకు బీమా సొమ్ము లభిస్తుందని రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ వెల్లడించారు.అసిస్టెంట్ కమిషనర్ జి.ఆర్.జె.ఆర్. మాధవ శంకర్ మాట్లాడుతూ.. తమ కార్యాలయ పరిధిలో ఉమ్మడి గుంటూరు, కష్ణా, ప్రకాశం జిల్లాలు వుండగా, దాదాపుగా 20లక్షల మంది పీఎఫ్ సభ్యత్వం కలిగి వున్నారని తెలిపారు. వీరందరికీ తాము నిరంతరం విశేష సేవలు అందిస్తున్నామన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ,జర్నలిస్ట్ ఎం. రమేష్ బాబు పాల్గొన్నారు.

మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

ప్రజాశక్తి - మాచర్ల

మొక్కలు పెంచటం ద్వారా పర్యావరణ సంరక్షణ సాధ్యమని స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పుర స్కరించుకుని మండాది రహదారిలోని నగరవనంలో బుధ వారం 200 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా 'పర్యావరణ సంరక్షణ' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం వ్యర్థ పదార్థాల తిరిగి వినియోగంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆర్టికల్ 21 రైట్ టూ లైఫ్ గురించి వివరించారు. మాచర్ల సబ్ డివిజన్ ఫారెస్టు అధికారి విద్య మాట్లాడుతూ ఆక్సిజన్‌ను అందించే రావి, గానుగ, మామిడి, వేపతో పాటు మెడిసినల్ ప్లాంట్‌లను అందించే అడవుల సంరక్షణ అవసరమని చెప్పారు. కార్యక్రమంలో ఎపి నేషనల్ గ్రీన్ కోర్ పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ ఆయేషా సుల్తానా, న్యాయవాదులు జి.వెంకటేశ్వర్లు, వై . కృష్ణమూర్తి, రామారావు, శ్రీనివాస్, శ్రీహరి, గురుప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ గంగా భవాని బాయ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడు కలను నిర్వహించారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ బి.రవి

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం, విప్పర్లరెడ్డిపాలెం ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల (ఏపీ మోడల్) స్కూల్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రవి నాయక్ మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడాలని, పర్యావరణ పరిరక్షణలో తోటి సామాజికులను, తల్లిదండ్రులను, భాగస్వాములను చేయాలని, 'ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగం' వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ఫలితంగా భూమి వేడెక్కుతోందని, ఇది కొనసాగితే జంతువులకు, మానవులకు మనుగడే కష్టమవుతుందని అన్నారు. కనుక, ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగాన్ని మానాలని, మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లేకార్డులు చేతికిచ్చి పర్యావరణ పరిరక్షణ కోసం నినాదాలు చేయించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో అధ్యాపక, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుడు తల్లిదండ్రులు .. ఇప్పుడు కొడుకు

- ఒకే కుటుంబం నుండి ముగ్గురు ఎమ్మెల్యేలు
- 1972లో ఇండిపెండెంట్‌గా.1983లో టిడిపి తరపున గెలిచిన జూలకంటి తండ్రి నాగిరెడ్డి
- 1999లో టిడిపి అభ్యర్థిగా తల్లి దుర్గాంబ
- 2024లో టిడిపి ఎమ్మెల్యేగా బ్రహ్మానందరెడ్డి
- మాచర్లకు, జూలకంటి కుటుంబానికి ప్రత్యేకత

తల్లిదండ్రులు జూలకంటి నాగిరెడ్డి, దుర్గాంబ, కొడుకు బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

ఉమ్మడి గుంటూరుజిల్లాలోని మాచర్ల నియోజకవర్గానికి చెందిన జూల కంటి కుటుంబం రాజకీయంగా ఓ రికార్డు సృష్టించింది. ఈ కుటుంబం నుండి ముగ్గురు శాసనసభ్యులుగా ఎన్నిక కావడం అరుదైన రికార్డుగా చెప్పవచ్చు. ఒకే కుటుంబం నుంచి తండ్రి, తల్లి, కుమారుడు ముగ్గురు శాసనసభ్యులుగా ఎన్నికైన నియోజకవర్గం మాచర్ల. మాచర్ల నియో జకవర్గంపై జూలకంటి కుటుంబానిది రాజకీయంగా చెరగని ముద్ర. దివంగత జూలకంటి నాగిరెడ్డి 1964లో మాచర్ల సమితి అధ్య క్షులుగా ఎన్నికై మాచర్ల రాజకీయాలను తనదైన శైలిలో నడిపించారు. నియో జకవర్గంలో బలమైన కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా స్వతంత్రంగా తన కంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని రాజ కీయాలను నడిపారు. 1967 మాచర్ల శాసనసభ ఎన్నికలలో ఇండి పెండెంట్ అభ్యర్థిగా పోటి చేసి, కాంగ్రెస్ అభ్యర్థి వెన్నా లింగారెడ్డిపై 80 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పొందారు. 1972 అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి ఇండిపెండెం ట్‌గా పోటి చేసిన నాగిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వెన్నా లింగారెడ్డిపై 11,169 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో టిడిపిలో చేరిన నాగిరెడ్డి, గురజాల నియో జకవర్గం నుండి పోటి చేసి కాసు కృష్ణారెడ్డిపై 12,722 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత 1999లో మాచర్ల అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో నాగిరెడ్డి భార్య జూలకంటి దుర్గాంబ పోటి చేసి, కాంగ్రెస్ అభ్యర్థి పిన్నెల్లి లక్ష్మారెడ్డిపై 1,951 ఓట్ల తేడాతో గెలు పొందారు. 2004లో జూలకంటి నాగిరెడ్డి, దుర్గాంబల కుమారుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టిడిపి తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పిన్నెల్లి లక్ష్మారెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. 2009లో జరిగిన ఎన్నికలలో తిరిగి టిడిపి తరపున పోటి చేసిన బ్రహ్మానందరెడ్డి , పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి చేతిలో మళ్లీ ఓటమి చవి చూశారు. 2024 అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి తరపున పోటీ చేసిన బ్రహ్మానందరెడ్డి, వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిపై 33, 318 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. దీంతో ఒకే కుటుంబం నుండి తండ్రి,తల్లి, కుమారుడు ముగ్గురు శాసనసభకు ఎన్నిక కావడం ఒక ప్రత్యేకత. ఒకే కుటుంబం నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలుగా పని చేసిన ప్రాంతం మాచర్ల తప్ప జిల్లాలో మరో ప్రాంతంలో లేకపోవడం విశేషం.

దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోండి

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

దోమలు వలన ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమిస్తాయని, అవి వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ సూచించారు. సత్తెనపల్లిలోని మార్కెట్ యార్డు ఆరోగ్య కేంద్రం పరిధిలోని 4వ సచివాలయం జెండా జెట్టు ప్రాంతంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే డెంగీ, మలేరియా, చికున్ గున్యా లాంటి వ్యాధులపై ప్రజలకు వివరించారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. మలేరియా, డెంగీ వ్యాధులను వ్యాప్తి చేసే ఎనాఫిలస్ ఈడీస్ ఈజిప్ట్ జాతి దోమలు మంచినీటిలో గుడ్లుపెట్టి తన సంతతిని పెంచుకుంటాయని అన్నారు. వర్షాకాలంలో అనవసరపు వాటిలో నీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.పి చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్లు రోశయ్య, రాజేష్ పాల్ నాగ మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు హుసేన్, షరీఫ్, కిరణ్ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ..

కొనసాగుతున్న మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో 5వ రోజు బుధవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు కొనసాగాయి. మండలంలో వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో అవగాహన ర్యాలీ జరిగింది.డాక్టర్ ఎస్.రేవతి భాయి మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. దోమ తెరలను తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు. తలనొప్పి, జ్వరం వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎంపిహెచ్ఇఓ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఇచ్చే వారికే కూటమి మద్దతివ్వాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం కావాలంటే ప్రత్యేక హోదా ఒక్కటే మార్గమని రాష్ట్రానికి ఈ హోదా ఇచ్చే వారికే టిడిపి జనసేన కూటమి మద్దతు ఇవ్వాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లెల్ల పాల్ రాజ్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి లో పాల్ రాజ్ బుధవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పుకొరుకుని టిడిపి కూటమిని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామంటే ఎన్డీఏ కూటమికి లేదా, ఇండియా వేదికకు గాని టిడిపి కూటమి తమ మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా గ్యారెంటీ తీసుకోకుండా మద్దతు ఇస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు నల్లూరి రవికుమార్, సత్తెనపల్లి మండల కార్యదర్శి గంగోలు రమేష్, సత్తెనపల్లి మండల అధ్యక్షులు ఎ.కులరాజు పాల్గొన్నారు.

'జగన్‌పై కేసుల విచారణ వేగవంతం చేయండి'

ప్రజాశక్తి - నరసరావుపేట

వైసిపి పాలనను ప్రజలు ఛీ కొట్టారని, ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే విధ్వంసకర పరిపాలనకు శ్రీకారం చుట్టిన వైఎస్ జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వికలాంగులు, వయోవృద్ధులు సహాయ సంస్థ మాజీ ఛైర్మన్ గోను గుంట్ల కోటేశ్వరరావు విమర్శించారు. నరసరావుపేటలోని జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం గోనుగుంట్ల మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇక నుంచి జగన్ ఖాళీగానే ఉంటారు కనుక ఆయనపై కేసులను న్యాయస్థానాలు మూడు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని కోరారు. నరసరావుపేట, మాచర్ల నియోజకవర్గాల్లో సుదీర్ఘ కాలం తర్వాత విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

క్షతగాత్రుడు అనిల్‌కు జీవి పరామర్శ

దాడి చేసిన వ్యక్తులపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని కొప్పుకొండకి చెందిన టిడిపి కార్యకర్త నగిరి అనిల్ పై గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు బుధవారం క్షతగాత్రుని పరామర్శించారు. ఈనెల నాలుగో తేదీన ఎన్నికల ఫలితాల్లో టిడిపి, జనసేనకు వచ్చిన ఆధిక్యతలను తన స్టేటస్‌లో పెట్టుకున్నానని, గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కోలా నాగేశ్వరరావు, నూలి గురు నాథంతో పాటు మరో ఇద్దరు కర్రలతో దాడి చేసి తన కాలు విరగగొట్టారని ఆంజనేయులు వద్ద బాధితుడు వాపోయాడు. ఈ దాడిలో తన కాలి నరం పూర్తిగా దెబ్బతిందని, కాలు కదలటం లేదని, ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పినట్లు వివరించాడు. తమ పార్టీ కార్యకర్తపై అమానుషంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జివి ఆంజనేయులు పోలీసులకు సూచించారు. అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని బాధితుడికి ఆయన భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

సురక్షిత భూమిని భావితరాలకు అందిద్దాం

గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి - జిల్లాలో పలుచోట్ల ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

పర్యావరణ హిత జీవనశైలిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని, వాతావరణంతోపాటు భూమి కలుషితం కాకుండా అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి, గుంటూరు ఒకటవ అదనప సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వై.గోపాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి మాట్లాడుతూ ఈ ఏడాది పర్యావరణ దినోత్సవం ప్రధాన థీమ్ అయిన 'మన భూమి - మన భవిష్యత్'ను ప్రతిఒక్కరూ గుర్తించాలని, భూమిని కాలుష్య రహితంగా ఉంచడంలో ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. పర్యావరణానికి మేలు చేసేవిధంగా జీవించాలని, ప్రకతి ప్రసాదించిన గాలి, నీరు, భూమి స్వచ్ఛతను కాపాడేలా కృషి చేయాలని కోరారు. మొక్కలు పెంచాలని, నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలని, ధ్వని కాలుష్యాన్ని నియంత్రించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని కోరారు. ఇలా చేయడం ద్వారానే భూమిని సురక్షితంగా ఉంచి మన తదతంతర తరాలకు అందించ`గలమని చెప్పారు. వాతావరణం కాలుష్యకరంగా మారకుండా ఉంటేనే మనమూ ఆరోగ్యవంతంగా జీవించగలమనే విషయాన్ని అందరూ గుర్తించా లన్నారు. ఈ సందర్భంగా కోర్టు అవరణలో పలు రకాల పండ్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ఎం.నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.అనురాధ, ఉపాధ్యక్షులు గౌరిశంకర్, ప్యానల్ అడ్వొకేట్ కట్టా కాళిదాసు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి తదితరులు

గుంటూరు టిజెపిఎస్‌లో మొక్కలు నాటుతున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

తెనాలిలో అధ్యాపకులతో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎంఈఓ జయంతి బాబు

చలమయ్య కాలేజీలో మొక్కలు నాటుతున్న సెక్రెటరీ, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక టిజెపియస్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మాం మాట్లాడుతూ మానవ జీవన మనుగడ కోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని, అప్పుడే సకాలంలో వర్షాలు పడి నీటి శాతం పెరుగుతుందని, చెరువులు, కుంటలు, నదులలో నీరుచేరి పాడిపంటలు, సాగునీరు, త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. అంతే కాకుండా పర్యావరణానికి హాని కలిగించే కత్రిమ రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని వినియోగించకుండా ఉండాలని, ముఖ్యంగా యువత ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎబిపి మనోహర్ మాట్లాడుతూ మన పూర్వులు వేసిన మొక్కలు ఇప్పుడు చెట్లుగా మారి మనకు మంచి గాలి, పండ్లు, నీడ ఇస్తుంటే మనం అనుభవిస్తున్నామని, మన ముందు తరాలవారు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఇప్పుడు తప్పకుండా మొక్కలు నాటలని చెప్పారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ భానుమురళి, గుంటూరు జాతీయ సేవాపథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్. జె.వి.సుధీర్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి ఆర్.జయశైలజ, మేజర్. పి.కుమార్‌రాజా, పి. అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంకరమైన ఉష్ణోగ్రతల వల్ల భూమిపై జీవరాసులు ఏవిధంగా తల్లడిల్లుతున్నదీ చూస్తున్నామని, దీనికి ప్రధాన కారణం చెట్ల నరికివేత అని తెలిపారు. ఇకనైనా మేల్కోనకపోతే తీవ్ర నష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. కాబట్టి భూతాపాన్ని తగ్గించటానికి విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల కమిటీ సభ్యులు కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యం పోయి మానవునికి కావాల్సిన ఆక్సిజన్ విరివిగా అందిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ చెట్లు నరకటం సులువేనని, వాటిని పెంచటమే కష్టం అన్నారు. మొక్కలు నాటటంతోపాటు, అవి పెద్దయ్యే వరకూ సంరక్షణ చేయాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎ.శ్రీధర్, అద్యాపకులు, రాజరాజేశ్వరి, ఇందిర, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పర్యావరణం పట్ల ప్రతి పౌరులు అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి-2 వి జయంతి బాబు అన్నారు. బుధవారం స్థానిక కొత్తపేట విద్యాశాఖ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. తొలత పర్యావరణానికి సంబంధించిన ప్లకార్డులతో దేవిచౌక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. నో యూస్ సింగల్ ప్లాస్టిక్ అంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంఈఒ మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాలతో పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు బోధించడం, వారిలో పర్యావరణ పరిరక్షణ పెంపొందించేలా పాఠశాలల్లో ఏకో క్లబ్బులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ హెల్దీ లైఫ్ స్టైల్ ని అలవర్చుకోవాలని తెలిపారు. పర్యావరణ దినోత్సవం సంబంధించిన రోజువారీ ప్రణాలికను జూన్ 12 నుండి 19వరకు పలు యాక్టివిటీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక రికార్డులను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు . పలు పాఠశాలల అధ్యాపకులు, ఎంఈఒ కార్యాలయం సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, ధరణి పచ్చని అడవులతో ఆరోగ్యంగా ఉంటేనే జీవరాశికి మనుగడ, భవిష్యత్ సజావుగా సాగుతుందని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవ ం నిర్వహించారు. కార్యక్రమంలో మోహనరావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమ విభాగం 1973 నుండి ఏటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ దినోత్స వం సందర్భంగా విరివిగా చెట్లు నాటడం, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, ఘన వ్యర్థాలను నిర్మూలించడం, ప్రజా రవాణా ను వినియోగించడం, సేంద్రీయ ఎరువులు వాడడం, అడవులను కాపాడు కోవడం, మానవాళి మనుగడ కోసం భూమిని పునరుద్ధరించడం, ఎడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకునే శక్తిని పెంపొందించడం వంటి లక్ష్యాలతో సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని, కె మంజుల, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మనోహర్‌కు అభినందనల వెల్లువ

మనోహర్‌ను సత్కరిస్తున్న గణేష్ యూత్ బృందం

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ను వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అభినందించారు. బుధవారం బోస్ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో మనోహర్ అంగలకుదురుకు చెందిన గణేష్ యూత్ బందం కలిసింది. ఆయన విజయంపై హర్షం వ్యక్తం చేసింది. గజమాలతో మనోహర్ ను సత్కరించారు. గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, శరణు గిరి, కనగాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటోనగర్ అసోసియేషన్ బృందం కూడా మనోహర్‌ను అభినందించింది. మనోహర్, పవన్ కళ్యాణ్ చిత్రాలతో కూడిన భారీ కేక్ ను ఏర్పాటు చేసి మనోహర్ తో కట్ చేయించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు చుక్కపల్లి శివనాగేశ్వరరావు, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

మనోహర్‌తో భారీ కేక్ కట్ చేయిస్తున్న ఆటోనగర్ అసోసియేషన్

కథలు చెబుతున్న చిన్నారులు

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం పిల్లలకు ఆసక్తి కలిగించే కథలు చెప్పారు. అనంతరం చిత్రలేఖనంలో మెళకువలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దొప్పలపూడి రమేష్ బాబు

8న తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో కుట్టు శిక్షణ రెండవ బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో మహిళలకు కుట్టు శిక్షణా తరగతులు రెండవ బ్యాచ్ ఈ నెల 8 వ తేదీ శనివారం తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించటం జరుగుతుందని విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు బుధవారం మీడియాతో తెలిపారు. మొదటి బ్యాచ్ ఫిబ్రవరి20న ప్రారంభమై మే 23న ముగిసిందని తెలిపారు. రెండవ బ్యాచ్‌ని శాసన మండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి పాల్గొని ప్రారంభిస్తారన్నారు. అతిథులుగా మాజీ ఎం.పి.పి ముద్దన నగరాజ కుమారి, నర్రా బాలకృష్ణ, పారిశ్రామికవేత్త అరవపల్లి కృష్ణ, విద్యావేత్త ముద్దన రాఘవయ్య పి.ఎ.ఎస్. కళాశాల ప్రిన్సిపాల్ డా.గుర్రం వీరరాఘవయ్య పాల్గొంటారనితెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రమేష్ బాబు కోరారు. సమావేశంలో విజ్ఞాన కేంద్రం నిర్వహణ కమిటీ కన్వీనర్ జంపని రామారావు, కో కన్వీనర్ కొత్తా వెంకట శివరావు, బాధ్యులు చుక్కా యానాదులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలతో సహపంక్తి భోజనం చేస్తున్న దిలీప్ రాజా

గిరిజనులతో దిలీప్‌రాజా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సిని దర్శకులు, మా ఎపి అధ్యక్షులు దిలీప్ రాజా పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రూరల్ ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. కొలక లూరు కాల్వ కట్ట పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన మహిళలకు, వృద్ధులకు, చిన్నారులకు నూతన వస్త్రాలు బహూకరించి అన్న వితరణ నిర్వహించినట్లు దిలీప్ రాజా తెలిపారు. అనంతరం వారితో సహపంక్తి భోజనం చేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు అందజేస్తున్న బొకేలు, శాలువాలకు బదులుగా పేదవారికి గుప్పెడు సహాయం అందించాలని దిలీప్ కోరారు. తన శ్రేయస్సుకోరే సినిమా యూనిట్ సభ్యులు, సాంకేతిక నిపుణులు, మిత్రులు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో రావూరి అంజలి , సిని సహాయ దర్శకులు వెంకి రావణ్ పాల్గొన్నారు.

చంద్రబాబుని కలిసిన పెమ్మసాని దంపతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయిన పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడ్ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన సతీమణి రత్నతో కలసి ఆయన చంద్రబాబుని కలిసి పలు అంశాలపై చర్చించారు. భారీ మెజార్టీ సాధించి నందుకు చంద్రబాబు పెమ్మసాని దంప తులను అభినందిం చారు. ఓటర్లకు ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ ఓటర్లను తమ బాధ్యత తెలుసుకునేలా చేయడంలోనూ పెమ్మసాని చేసిన కృషిని చంద్రబాబు ఈ సందర్భంగా అభినం దించారు. అనంతరం చంద్రబాబుతో కలిసి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

నూతి బాపయ్య చౌదరి సేవలకు నీతిఆయోగ్ గుర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు

నూతి బాపుతో నీతిఆయోగ్ సరస్వత్, తదితరులు

నాట్స్ అధ్యక్షులుగా నూతి బాపయ్య చౌదరి (బాపు) నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా వేలాదిమందికి సహాయక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు నీతి అయోగ్ ఆఫ్ ఇండియా బాపును ప్రత్యేకంగా అభినందించింది. బుధవారం ఢిల్లీలోని నీతి అయోగ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యులు పద్మభూషణ్ డాక్టర్ విజయ్‌కుమార్ సరస్వత్ గుర్తింపు పత్రాన్ని నాట్స్ అధ్యక్షులకు అందజేసి సత్కరించారు. నాట్స్ మన గ్రామం-మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది మందికి సేవలు, సహాయ కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను ఆ సంస్థకు నీతి ఆయోగ్ (ప్లానింగ్ కమిషన్) ఆఫ్ ఇండియా గుర్తింపునిచ్చింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ సరస్వత్ మాట్లాడుతూ నాట్స్, స్పర్ష్ ఫౌండేషన్ సంస్థలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని దివ్యాంగులకు, వికలాంగులకు, పిల్లలకు సేవా కార్యక్రమాలతో పాటు మొబైల్ వ్యాన్‌ని ఏర్పాటు చేసి డాక్టర్ల సేవలను అందించడం అభినందనీయమన్నారు.వీటితోపాటు వారికి పునరావాస కార్యక్రమాలు చేపట్టడం గ్రామీణ గిరిజన తండాల్లోని అవసరమైన వారిని గుర్తించి సహాయ కార్యక్రమాలు చేయటం స్ఫూర్తిదాయకమన్నారు. దివ్యాంగుల కోసం ఆటిజం కేర్ అండ్ వీల్ పేరుతో మొబైల్ ఏర్పాటు చేసి దాని ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాలలో దివ్యాంగులుగా బాధపడే వారికి సహాయపడే విధంగా డాక్టర్లు, ఫిజియోథెరపిస్ట్, ఎడ్యుకేషన్ కిడ్స్‌ను పంపించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించటం అభినందనీయం అన్నారు. అభినందన అందుకున్న బాపుతోపాటు నాట్స్ కోఆర్డినేటర్ రవితాంధ్ర, స్పర్ష్ ఫౌండేషన్ అధినేత పంచముఖి, డాక్టర్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - తెనాలి

ఈనెల 7న చినరావూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు తెలిపారు. జాబ్ మేళాలో వస్త్ర పరిశ్రమకు చెందిన 14 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని, ఐటిఐ లో ఫిట్టర్, టర్నర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్, వెల్డర్, ఎంఎంవి, డీజిల్ మెకానిక్ డిప్లమా కలిగిన వారు జాబ్ మేళాకు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు బయోడేటాతో పాటు విద్యార్హతలు, ఆధార్ జిరాక్స్ ప్రతులతో ఉదయం 10 గంటలకు ప్రాంగణంలో హాజరు కావాలన్నారు. వివరాలకు 90144 91772 నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో క్రాంతికుమార్

ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు బాపట్ల జట్టు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీ స్టేట్‌లెవల్ జూనియర్ మెన్స్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు బాపట్ల జిల్లా జట్టు ఎంపికైనట్లు గుంటూరు జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం పేరేచర్ల గ్రౌండ్‌లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన నల్లమల జోనల్ స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు, బాపట్ల జిల్లా జట్లు తలపడగా బాపట్ల గెలుపొందింది. గెలుపొందిన జట్టు ఈనెల 6, 7, 8 తేదీల్లో విజయవాడ, సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్స్‌లో జరిగే ఏపీ స్టేట్ లెవల్ జూనియర్ బాయ్స్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైందని క్రాంతికుమార్ తెలియజేస్తూ గెలుపొందిన జట్టుకు అభినందనలు తెలియజేశారు.

అన్ని విధాలా వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి : జీవీ

వినుకొండ ఎమ్మెల్యే జీవీకి వెల్లువెత్తిన అభినందనలు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలో జీవీ ఆంజనేయులు నివాసానికి తరలివచ్చిన అభిమానగణం

కూటమి ప్రభంజనంలో అపూర్వ విజయం అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన జీవీ ఆంజనేయులుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. మంగళవారం నాటి ఫలితాల్లో ప్రత్యర్థుల అంచనాలకు కూడా అందని రీతిలో 30,267 ఆధిక్యంతో గెలుపొందిన జీవీ ఇంటికి, పార్టీ కార్యాలయానికి బుధవారం పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు తరలి వచ్చారు. నియోజవర్గం నలుమూలల నుంచీ బృందాలుగా వచ్చిన వారంతా జీవీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వారందరి సందర్శనలతో మంగళ వారం మధ్యాహ్నం నుంచే వినుకొండలోని జీవీ స్వగృహం, వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో సందడ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ చివరి వరకు విజయాన్ని అడ్డుకోవడానికి అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా, ఎమ్మెల్యే బొల్లా బెదిరింపులు, ఆకృత్యాలకు ఎదురు నిలిచి తిరుగులేని విజయం అందుకోవడం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందన్నారు. తన నివాసానికి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలను జీవీ ఆంజనేయులు ఆప్యాయంగా పలకరించారు. కారుపై ఎక్కి వారందరికీ అభివాదం చేశారు. క్లిష్ట సమయంలో జీవితంలో మరిచిపోలేని ఘన విజయాన్ని అందించిన వినుకొండ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాననీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు జీవీ ఆంజనేయులు. తన విజయానికి శ్రమించిన ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మాచర్లకు సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి : బ్రహ్మారెడ్డి

అఖండ మోజారిటీని అందించిన మాచర్ల ప్రజానీకానికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - మాచర్ల

జూలకంటి విజయానికి మాచర్లలో కేక్ కట్ చేస్తున్న అభిమానులు

మాచర్ల నియోజకవర్గంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమి అభ్యర్థిగా పోటి చేసిన తనను అఖండ మోజారిటీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మీడియాకు వీడియో మేసేజ్‌లను ఆయన పంపారు. తనకు అండగా నిలిచిన మాచర్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి తన వంత కృషి చేస్తానని తెలిపారు. సాగు, తాగునీరు ప్రధాన అంశాలుగా తీసుకోని అభివృద్ధికి పనిచేస్తానని వివరించారు. విద్య, వైద్యం తదితర రంగాలలో అభివృద్ధి సాధించేందుకు పని చేస్తానని తెలిపారు. ప్రజల ఆస్థులకు రక్షణగా నిలుస్తానని వివరించారు. ఆయన విజయోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయంలో, పలు వార్డులలో నాయకులు కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపులేటి బ్రహ్మానాయుడు, కంభంపాటి అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రజలు బ్రహ్మారెడ్డికి బ్రహ్మారథం పట్టినట్లు తెలిపారు. ఆఖండ మోజారిటీతో గెలిపించారని కోనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు, గుండాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నటనలో అపరిచితుడ్ని మించిపోతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కుటుంబ సభ్యులతో గెలుపు సంబరాల్లో పాల్గొన్న పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట :ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్ల అరాచకం పై చెంప చెల్లుమని పించేలా ప్ర జలు తీర్పునిచ్చారని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం స్థానిక పండరిపూరములో గల తన నివాసంలో తన కుటుంబ సభ్యులతో విజయోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పుడు ఆ దేవుడికే తెలియాలంటున్న జగన్ నటనలో అపరిచితుడుని మించి పోతున్నారనీ ఎద్దేవా చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని స్థానాలు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు గెలుచుకో వడంతో పాటు పల్నాడు జిల్లాలో మంచి మెజార్టీతో గెలు పొందడంతో శ్రేణులు సంబరాలు చేసుకున్నారన్నారు. ఆధిక్యం ఎంత వస్తుందనే విషయాన్ని ముందు నుంచే ఆలోచిం చా మన్నారు. ఇప్పుడు అది కూడా తేలిపోయిందని 33 వేల కుపైగా మెజార్టీ అందించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. అపూర్వ విజయాన్ని అందించిన ప్రజలకు మరిమరి రుణపడి ఉంటానని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

లోకేష్‌ను అభినందిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు

అధికార వైసిపిని చెలా చెదురు చేసిన చారిత్ర క విజయం కూటమి బాధ్య తను మరింత పెంచిం దని మాజీమంత్రి, చిలకలూ రిపేట విజేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఒక్కసారి అధికారం ఇచ్చాక ఏం చేసినా సహిస్తారు, భరిస్తారు అనే తరహాలో వ్యవహారించడంతోనే వైకాపాను కిలోమీటర్ల లోతున భూమిలో పాతిపెట్టేశారని చురకలు వేశారు. బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి కూటమి అభ్యర్థి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి 91 వేలకుపైగా ఓట్లతో విజయం సాధించిన లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్‌ను శేషవస్త్రంతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగానే ప్రత్తిపాటిని లోకేష్ అభినందించారు.

టిడిపి నేతల కార్యాలయాల్లో కోలాహలం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి :నూతనంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయిన టిడిపి నేతల కార్యాలయంలో బుధవారం సందడి కన్పించింది. గుంటూరులో నివాసం ఉంటున్న ఎమ్మెల్యేలు గల్లా మాధవి, కన్నా లక్ష్మీనారాయణ, నశీర్ అహ్మద్, యరపతినేని శ్రీనివాసరావు, తెనాలి శ్రావణ్‌కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ తదితరుల నివాసాలల్లో పార్టీనాయకులు, కార్యకర్తలు,అభిమానులు,అధికారులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు యర్రగోపు నాగేశ్వరరావు, మేకల బాబు రావు లు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

గల్లా మాధవికి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపినాయకులు డేగల తదితరులు